పల్లవి: ఓయ్ మేఘంలా తేలిందే నా చిన్ని మనసే

హే మిల మిలలా మిణుగురులా మారింది వరసే

కన్నులకి ఈ రోజిలా అందంగా లోకం కనిపించెనే నీ వల్ల

చాలా బాగుందే నీ వెంటుంటే ఏదో అవుతుందే నీతోవుంటే ||పల్లవి||

కల్లగంత కట్టినా కళ్ళముందు వాలినే వింతలన్ని

నువ్వు పక్కనుంటే పిల్లగాలి కూడా పాడుతోంది కొత్త పాటే హో

ఎంత దూరమెళ్లినా జంటకట్టి వచ్చేనే కాలి గుర్తులన్నీ మనవెంటే

మండుటెండ వెండి వెన్నెలై పూసే పెదవులు తెలియని రాగం తీసే హో

తలుపులు తియ్యని కవితలు రాసే ఒక ఆశే విరబూసే

నా మనసు పలికేది నీ ఊసే ||పల్లవి||

చెయ్యిపెట్టి ఆపన తిట్టికొట్టి ఆపన పరుగుపెట్టే ఈ నిమిషాన్ని

ఈ క్షణమే శాశ్వతమే అయిపోని హో

వెళ్లనివ్వనంతగా హత్తుకున్నాయిగా ఈ తీపి జ్ఞాపకాలన్నీ

ఊపిరున్నదాకా చిన్ని గుండె దాచిపెట్టుకోని యెంతని ఆపను నా ప్రాణాన్ని

హో యేమని దాచను నా హృదయాన్ని నీతోనే చెప్పనీ

ఈ బయట పడలేని మౌనాన్ని ఓయ్ నీవల్లే గువ్వల్లే ఎగిరింది మనసే

హే ఈరోజే నా కలలో వుందెవరో తెలిసే

పుట్టిన ఇన్నాళ్లకా వచ్చేది? వేడుక ఇన్నేళ్లకా తెచ్చేది?

చాలా బాగుందే నీ వెంటుంటే ఏదో అవుతుందే నీతోవుంటే



Contributed By: Hareesh S

www.telugulyrics.org